# కొత్త కెరటాలు-7

27-10-71.



# సత్తిరాజు లక్ష్మీనారాయణ

బి. కాం., బి. యల్.

గదినిండా చిందర వందరగా పిసర్స్. డొనాల్డ్ డక్, మిక్కీమౌస్, మ్యాడ్ వగైరా కామిక్స్ నుంచి హిస్టరీ ఆఫ్ వెస్టర్న్ ఫిలాసఫీదాకా అన్ని మైన పుస్తకాల దొంతరలు. వాటి మధ్య ఇరుక్కుని కూర్చున్న ఒకరిద్దరు మిత్రులు. గోడ మీద ఆదే గులాం అలీఖాన్. సత్యజిత్‌రాయ్ వగైరా హీరోల ఫోటోలు. ఒకమూల హార్మోనియం, మరొక మూల టేప్ రికార్డర్ చుట్టూ కుంచెలు, కలాలు, పెన్సిళ్ళు, రబ్బర్లు, స్కెచ్చి డ్రాయింగ్ పేపర్ ముక్కలు. ఇండియన్ ఇంక్ బాటిల్స్ గగ్గోలుగా పరివేష్టించి వుండగా, నేపథ్యంలో రికార్డు ఛేంజర్ నుంచి విలాయత్ ఖాన్ సితార్ సంగీతం సుతారంగా వినిపిస్తుండగా, వంచిన తల ఎత్తకుండా నాన్‌స్టాప్‌గా గోళ్ళు కొరుకుతూ లేదా మైకేలేంజిలో యాంటోనియోని సినీ జీవితాన్ని పరిశీలిస్తూ, ఆనో కార్నో దానికి కావలసిన మేరా గదిలోను, చేస్తున్న బొమ్మకి సరిపడిన మేరా మనస్సులోను చిన్న సైజు విడిపోని స్థలాలను కల్పించుకుని, తెల్ల కాగితంపై నల్లసిరాతో సౌందర్య సృష్టి చేస్తున్న ఆసామీ అసలు పేరు సత్తిరాజు లక్ష్మీనారాయణ. ఇంటా బయటా బాపు అంటారు. అతని చిత్ర కళా నైపుణ్యం చూసి బాపురే అంటారు.

పద్దెనిమిదేళ్ళగా ఇదే వరస. ఈ పద్దెనిమిదేళ్ళలోను అతని కలంనుంచి వేలకొద్దీ రేఖా చిత్రాలు వెలువడ్డాయి. తెలుగు పుస్తకాలు, పత్రికలు వెళ్ళగలిగినంత దూరం అతని ప్రతిభను మోసుకువెళ్ళాయి.

గీత రహస్యాన్ని అతడు కాచి వడబోశాడు. కుంచెను కొంచెమే ఉపయోగిస్తాడు. ప్రధానంగా కలాయుధుడు: కలం అతని హలం. దానితో అతడు డ్రాయింగ్ పేపర్ అనే ఎడారిని దున్ని సౌందర్యాన్ని పండిస్తాడు. తెలుగు సినిమా తారల వగలు సైజుని పోలినంత స్థూలంగా వేసినా, లతామంగేష్కర్ కంఠస్వరమంత సన్నగా వేసినా అతని గీతలు అతనివేనని సంతకం చూడకుండానే చెప్పుకోవచ్చు.

ఇతర చిత్రకారులు అసూయపడే దగినంతగా అతని గీత రాణించడం వెనక చిన్ననాటినుంచి చేసిన కళారాధన, అంతకుముందే సంపాదించుకున్న జీనియస్సు వున్నాయి. పోస్ట్ మేగజీన్సులో నార్మన్ రాక్వెల్ లాంటి ప్రసిద్ధుల కళా చిత్రాల సన్నిధిలో చేసిన ఏకలవ్య శిష్యరికపు ఏకాంతారాధన వుంది. యూరోపియన్ ఓల్డ్ మాస్టర్స్ పోకడలున్నాయి. అజంతా, రాజపుత్, కాంగ్రా చిత్రాలనుంచి ఈనాటి సైకిడెలిక్ ఆర్టుదాకా రకరకాల కళారీతుల స్పర్శ వుంది. ముఖ్యంగా తెలుగు జీవితాన్ని, తెలుగు మనుషుల స్పర్శ వుంది. పొగరుబోతు లాంటి ఆత్మవిశ్వాసం వుంది. విజయం పొంది తీరాలనే విగ్రహంలాంటి పట్టుదల వుంది.

తొలిరోజులలో అతడు కథలకు హెడ్డింగులు వ్రాసే కొత్త అక్షరాలని, గుండ్రంగా వ్రాయడం చేతకాక రాకోలని ఆక్షేపించిన వాడున్నాడు. అక్షరాలు గుండ్రంగా వుండాలని కోరితే చిత్రకారుడు దేనికి, కంపోజిటర్ చాలదా అని సమాధానం చెప్పి పట్టుదలతో తన అక్షరాల కోటులనే అతడు ఫ్యాషన్ చేశాడు. ఇవాళ పత్రికలలో, పుస్తకాలపై, సినిమా ప్రకటనలలో ఎక్కడ చూసినా బాపు లెటరింగ్ ప్రత్యక్షమవుతున్నాయి.

"ఎడిటర్: ఈ కథకు బాపుచేత బొమ్మ వేయించగలరా" అని కోరేది కథా రచయితలు. బాపు బొమ్మ వేశాడు కనుక కథ బాగుంటుందనే కాకుండా అని చదివే పాఠకులు కావలసినంత మంది.

వెనకటికి (ముళ్ళపూడి వెంకటరమణ డిస్కవర్ చేసినట్టు) బ్రహ్మదేవుడు ఒక చక్కని ముక్కు తయారుచేశాడట. ఆ ముక్కు సన్నగా, పొడుగ్గా, నాజూకుగా చివర కొన తేలి పటెన్‌గా సైకిమార్గం మొదలెట్టింది. ఆ ముక్కు కొనమీద బెంగటుకుని బాపు దాన్ని తన బొమ్మలలో మాస్టర్ చేశాడు. అలాంటి ముక్కు తమకుంటే ఎంత బాగుంటుందని బెంగెట్టుకున్న అమ్మాయిలు, బాపు బొమ్మ అనే ఒక్క సెమ్మోసం తహతహపడి ఉపోషాలుండి సన్నగా, పొడుగ్గా, నాజూగ్గా తయారుకావడానికి ప్రయత్నించిన కాలేజీ కుర్రోళ్ళు ఎందరో వున్నారు.

సమకాలీన జీవితంలోని విద్యారాఅనస వైరుధ్యాలను వెటకరిస్తూ బాపు ఎందరో కార్టూనులు వేశాడు. కొన్ని హండ్రెడ్‌వాట్స్ బల్బులా వెంటనే గుప్పుమంటాయి. మరికొన్ని ట్యూబు లైటులా కొంత ఆలోచించిన తర్వాత గుప్పుమంటాయి. ముంతమీదకు అతని ప్రతికార్టూను డైనమైట్ లా పేలుతుంది.

కథలకుగాని, గేయాలకుగాని అతడు బొమ్మలు వేస్తే రచయిత భావాన్ని యథాతథంగా రేఖలలోనికి అనువాదం చెయ్యడు. రచయిత పాయింటుకి కౌంటర్ పాయింట్ కోసం వేట సాగించి, ప్రెస్ పేపర్ రాగానే అయిదు నిముషాలలో బొమ్మను పూర్తి చేయడం బాపు పద్ధతి. "ఆ. అతను కమర్షియల్ ఆర్టిస్టు: ఇలస్ట్రేషన్సేగా అతను వేసేది" అని పెదవి విరిచే హైబ్రో స్ ఈ విషయాన్ని కన్వీనియెంట్ గా మరిచిపోతారు.

గాలిబ్ గీతాలకు, అనార్ద్రనాస్తకానికి వేసిన చిత్రాల రేఖాసౌకుమార్యం అతని భావుకతకు అద్దం.

బాపు మార్క్సిస్టు అని చాలామందికి తెలియదు. కళ చిత్రాలలో వ్యతిరేకతకి దగ్గరగావచ్చే ఫ్యాంటసీతో అపూర్వ హాస్యాన్ని సృష్టించిన మార్క్స్ బ్రదర్స్ కామెడీలు అతనికి దాదాపు కంఠోపాఠం. ఛాపిన్ హార్డీకంటె లారెల్ అండ్ హార్డీ అతనికి ఇష్టం. మైకేల్ ఏంజిలో చిత్రాల కంటె మైకేలేంజిలో యాంటోనియోని ఇంటలెక్చువల్ చలన చిత్రాలు ఇష్టం. ఎప్పటికైనా తెలుగులో అలాంటి సినిమాలు రావడం సాధ్యమా అని అతని ఆవేదన.

ఒక తెలుగు పట్టణంమీద అలగకపోతే బాపు చిత్రకళనుంచి చలన చిత్రకళలోనికి బహుశా వెళ్ళేవాడుకాదు. అతని స్కోర్ బోర్డులో ఇప్పటి వరకు ఒకటిరెండు అందమైన ఎల్‌బిడబ్ల్యూలు, ఒకటి రెండు సిక్సర్లు, ఒక సెంచరీ వున్నాయి. బహుశా త్వరలో మరొక సెంచరీ కొట్టవచ్చు. కాని చిత్రకళలో తీసుకువచ్చిన కొత్త కెరటం లాంటిదాన్ని అతడు చలనచిత్ర కళలో ఇంకా తీసుకు రావలసివుంది. తెలుగు సినిమాను అభిమన్యువ్యూహంనుంచి బయటికి లాక్కు రావడానికి బాపులాంటి వాళ్ళు ప్రయత్నం చెయ్యవలసిన అవసరం వుంది.

పొట్టలాటిటే ఒకనేరం కాకపోతే బాపు ఓం మైన వ్యంగ్యాత్మక చిత్రకారుడు.

—ఎన్నార్